వివాహ వేడుకలో మొక్కలు పంపిణీ

అతిథులకు మొక్కలు అందజేస్తున్న నూతన వధూవరులు

ఇల్లెందు, మార్చి 16: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంచుతూ, పంచుతూ సేవలందిస్తున్న పర్యావరణ ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వర్లు తన కూతురు వివాహానికి వచ్చిన బంధువులందరికీ మొక్కలు పెంచాలని కోరుతూ మొక్కలు అందజేశారు. ఆది వారం ఇల్లెందు పట్టణం 24 ఏరియా జేకే సింగరేణి సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వ హిస్తూ పది సంత్సరాలుగా ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటుతున్నాడు. ఇల్లెందు వైసీ వోఏ క్లబ్ 24 ఏరియా ఇల్లెందులో ఆదివారం జరిగిన కూతురు వివాహానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేం దర్, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

నేడు ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పోలీసులు

అశ్వారావుపేట, మార్చి 16: జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ జాటోత్ హుస్సేన్ నాయక్ సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఉదయం చండ్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామ సమీపంలోని వెంగళరావు ప్రాజెక్టును సందర్శిస్తారు. కొన్నేళ్ళ క్రితం అధిక వర్షాలతో దెబ్బతిన్న అలుగుతోపాటు పోడు భూములను పరిశీ లించి గిరిజన రైతులతో మాట్లాడతారు. అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి సమీపం లోగల పెదవాగు ప్రాజెక్టును, గత ఏడాది అధిక వర్షాలతో కొట్టుకుపోయిన కట్టను పరి శీలిస్తారు. నష్టం వివరాలను ఇరిగేషన్ అధికారుల నుంచి తెలుసుకుంటారు. రాత్రికి అశ్వారావుపేటలో బస చేస్తారు. మంగళవారం ఉదయం పండువారిగూడెం, గాండ్ల గూడెం, కావడిగుండ్ల, రెడ్డిగూడెం ఏజన్సీ గ్రామాల్లో పర్యటిస్తారు. అక్కడి గిరిజన సంఘాల నాయకులతో సమావేశమవుతారు. సమస్యలపై చర్చిస్తారు. ఆశ్రమ పాఠశాల లను, వసతి గృహాలను తనిఖీ చేస్తారు. చైర్మన్ పర్యటన ఏర్పాట్లను, శాంతి భద్రతలను సీఐ కరుణాకర్, ఎస్సై యయాతి రాజు పర్యవేక్షిస్తున్నారు.

అథ్లెటిక్స్‌తో ఉద్యోగావకాశాలు

పోటీలను ప్రారంభిస్తున్న మహిధర్

దమ్మపేట రూరల్, మార్చి 16: అథ్లెటిక్స్‌లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవకాశాలు ఉంటాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మహిధర్ అన్నారు. దమ్మపేట గిరిజన బాలుర గురుకుల కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా స్థా యి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ సాధిస్తే పోలీస్, ఫైర్, ఫారెస్ట్, ఆర్మీ, నేవీ తదితర శాఖల్లో ఉద్యోగాలకు ఎంపిక కావ చ్చని చెప్పారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన వారికి క్రీడాకా రుల కోటాలో ఉద్యోగాలు దక్కుతాయన్నారు. ఈ పోటీలకు 80 మంది హాజరయ్యారు. ప్రతిభ చూపిన 23 మందిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి నట్లు మహిధర్ తెలిపారు. కోచ్‌లు గిరిప్రసాద్, నాగరాజు, పీడీ సరిత పాల్గొన్నారు.

కౌన్సిలర్ రూపకు అవార్డు

అవార్డు అందుకుంటున్న మోరె రూప

రామవరం, మార్చి 16: కొత్తగూడెం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మోరే రూపను 'సేవారత్న' అవార్డు వరించింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తారా ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన తెలంగాణ ఉగాది పురస్కార వేడుకలో ఆమెకు ఈ అవార్డును బీసీ కార్పొ రేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ప్రదానం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా, సామాజిక కార్యకర్తగా ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వివరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

అశ్వారావుపేట, మార్చి 16: స్థానిక అవేర్ ఐటీఐ కాలేజీ 1981 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం అదే కాలేజీ వేదికగా కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. కుటుంబాల యోగ క్షేమాలు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు సున్నం సత్యనారా యణ, కేవీ రామారావు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యా, వైద్యానికే ప్రభుత్వం పెద్దపీట

ఇల్లెందు, మార్చి 16: రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యా నికే పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం ఇల్లెందు పట్టణంలోని జేకే సెంటర్‌లో సింగరేణి స్థలంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు, ఇల్లెందు మండలం పుబెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి, ఇల్లెందు మండలంలో ఆర్ అండ్ బి రోడ్ నుంచి బోయతండా వరకు బీటీరోడ్ నిర్మాణ పనులు, రొంపేడు చెక్‌పోస్ట్ నుంచి మిట్టపల్లి వరకు బీటీ రోడ్ నిర్మాణ పను లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహాబూ బాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక సంస్థల అద నపు కలుక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్‌డీవో మధు, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో ధన్‌సింగ్, వైద్య శాఖ అధికారులు డాక్టర్ రవి బాబు, హర్షవర్ధన్, రామ్‌నివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంక టేశ్వర రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి, పక్కన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

పాత డిజైన్ ప్రకారం రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మించాలి

ఇల్లెందు, మార్చి 16: సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మించాలని, పలు సమస్యలపై సీఐటీయూ నాయకుడు అబ్దుల్ నబి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి పత్రం అంద జేశారు. ఆదివారం ఇల్లెందులో 100పడకల ఆస్పత్రి శంకుస్థాపనకు వచ్చిన మంత్రిని కలిసారు. పాత డిజైన్ ప్రకారం రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మించాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, ఇల్లెందు రెవెన్యూ డివిజన్‌గా మార్చి, కొమరారం, సుదిమళ్ళ, బోడును కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. మంత్రిని కలిసిన వారిలో అబ్దుల్ నబితో పాటు ఇల్లెందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ తదితరులు ఉన్నారు.

రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, మార్చి 16: రాజీవ్ యువవికాసం పథకం కింద గిరిజన నిరుద్యోగులకు ఐటీడీఏ ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరాలు https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5వ తేదీవరకు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఐటీడీఏ భద్రాచలం 9492806325, 9848522841లను సంప్రదిం చాలని లేదా మీ పరిధిలో ఎంపీడీవో కార్యాల యాల్లో సంప్రదించాలని పీవో కోరారు.

కొలతల పేరుతో ఉపాధి కార్మికులకు మోసం

బూర్గంపహాడ్, మార్చి 16: ఉపాధి కూలీలకు పనులు కల్పించాల్సిన అధికారులు కొలతల పేరుతో కార్మికులను మోసం చేస్తున్నారని, పనికి వెళ్తే కనీసం రూ.150 కూడా కూలీ పడక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఉపాధి అధికారు లను నిలదీశారు. ఆదివారం మండలంలోని సారపాక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉపాధి గ్రామస భలో కూలీలకు జరుగుతున్న అన్యాయంపై అధికారులను నిలదీశారు. కొలతలు లేకుండా రూ.300 కూలీ ఇవ్వా లని, 6 నుంచి 8 గంటలు పనులు చేయిస్తే సుప్రీం తీర్పు ప్రకారం రూ.600 రోజు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనుల ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, పలుగు, పార, తట్టలకు డబ్బులు కట్టించాలని అధికారు లకు సూచించారు. కూలీల సమస్యలను దృష్టిలో ఉంచు కుని రూ.300 కూలీ వచ్చేలా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో కంది మహేశ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత, ఫీల్డ్, టెక్ని కల్ అసిస్టెంట్, భూక్యా లక్ష్మణ్, తమ్మిశెట్టి వీరమ్మ, శైలజ, రామారావు, ఝాన్సీ, గౌరమ్మ, నాగమణి పాల్గొన్నారు.

గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నం విరమించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సుధాకర్

ఇల్లెందు, మార్చి 16: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీక రణకు చట్టబద్ధత చేయాలనే ప్రయత్నం మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఆదివారం ఇల్లెం దులో జిల్లా అధ్యక్షుడు తోట మల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయడం అశాస్త్రీయమని, దీనిపై పాల కులు, పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎస్సీలకు ప్రభుత్వం 18శాతం రిజర్వేషన్ పెంచేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు వాసుమల్ల సుందర్ రావు, ఏడెల్లి గణపతి, రమేశ్, మద్దెటి జయ, చిరంజీవి, కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, సాల్మన్‌రాజు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

రత్తమ్మ కుటుంబానికి రేగా పరామర్శ

రత్తమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రేగా

దుమ్ముగూడెం, మార్చి 16: దుమ్ముగూడెం గ్రామా నికి చెందిన గుండపనేని వెంకటేశ్వరరావు మాతృ మూర్తి గుండపనేని రత్తమ్మ సంస్మరణ కార్యక్రమానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజర య్యారు. తొలుత రత్తమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబస భ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, మండల కో-కన్వీనర్ జానీపాషా, యూత్ కన్వీనర్ లంకా శివ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, కొత్తూరు సీతారామా రావు, అపకా వీర్రాజు, సాగి వర్మ, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, భూక్యా చందు, అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, దేవయ్య, సూర్య, వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, నాగేశ్, రామకృష్ణ, భీమరాజు, వెంకటస్వామి పాల్గొన్నారు.

సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శిగా విజయ్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 16: సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శిగా నూనావత్ విజయ్ కుమార్‌ను నియ మించినట్లు జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ చెప్పారు. లక్ష్మీదేవిపల్లిలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. విజయ్ కుమార్‌కు బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. నాయకులు గుగులోత్ చందర్ నాయక్, గుగులోత్ విష్ణు నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

పాల్వంచ రూరల్, మార్చి 16: తొమ్మిదేళ్ళ బాలి కపై లైంగిక దాడికి ఒకడు యత్నించాడు. పోలీ సులు తెలిపిన వివరాలు.. సెంట్రింగ్ కార్మికుడు గడ్డం శివ, శనివారం రాత్రి తన ఇంటి సమీపంలో ఉన్న తొమ్మిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి. పక్కనే ఉన్న డాబా పైకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. ఆ బాలిక భయంతో కేకలు వేయడంతో పరారయ్యాడు. బాలిక తల్లి ఆది వారం ఇచ్చిన ఫిర్యాదుతో శివపై కేసు నమోదైంది.

సీసీ రోడ్లకు భూమి పూజ

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16: మండలంలోని తొట్టిపంపు, పెంట్లం, అన్నపురెడ్డిపల్లి, ఊటుపల్లి పంచాయతీల్లో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే జారే ఆదినా రాయణ ఆదివారం భూమి పూజ చేశారు. అధికా రులు, నాయకులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, మార్చి 16: మండలంలోని అయ్యన్నపాలెం, చండ్రుగొండ గ్రామాల్లో అంత ర్గత సీసీ రోడ్లకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆది వారం భూమి పూజ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి, మార్చి 16: ములకలపల్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం పర్యటిం చారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా వీధు లను శుభ్రం చేశారు. నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దమ్మపేట, మార్చి 16: ఎస్సీ వర్గీకరణకు చట్టబ ద్ధత వచ్చిన తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలన్న డిమాండుతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంఆర్‌పీఎస్ చేపట్టిన దీక్షలు ఆదివారం రెండోరోజుకు చేరాయి. రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు, నాయకులు కొలికపోగు ముసలయ్య, కొలికపోగు అశోక్‌కుమార్, రాయల పుల్లారావు, తోట కన్నారావు, నార్లపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

త్వరలోనే పాల్వంచ ప్రభుత్వాసుపత్రి ఆధునీకరణ

పాల్వంచ రూరల్, మార్చి 16: పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ పనులను త్వరలోనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఐదు డయాలసిస్ బెడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సరిపడి నన్ని బెడ్లు లేకపోవటంతో రోగులు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. పాల్వంచలో ఐదు, కొత్తగూడెంలో 10 బెడ్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.79 లక్షల అంచనా వ్యయంతో ఆసుపత్రి ఆధునీకరణ పనులకు పంపిన ప్రతి పాదనలకు పరిపాలనాపరమైన అనుమతులు వచ్చా యని, పనులు త్వరలోనే మొదలవుతాయని చెప్పారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

కిన్నెరసాని ఎడమ కాలువ సందర్శన

మండలంలోని కిన్నెరసాని ఎడమ కాలువను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం అధికా రులు, రైతులతో కలిసి సందర్శించారు. సాగునీటి సమ స్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. పంట పొలాలు ఎండిపోకుండా అదనపు మోటర్లు కేటాయించి నీళ్లు విడుదల చేయాలని అధికారులతో చెప్పారు.

డయాలసిస్ గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

వృతి నైపుణ్యం పెంచుకోవాలి

అశ్వారావుపేట, మార్చి 16: గ్రామీణ వైద్యులు తమ వృత్తి నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆర్ ఎంపీ, పీఎంపీ, పారా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు సత్యవరపు జగదీష్ అన్నారు. దేశంలో ప్రబలుతున్న కొత్త వైరస్‌లు, వింత జబ్బులపై కనీస అవగాహన ఉండా లన్నారు. అశ్వారావుపేటలో ఆదివారం మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిమితికి మించిన వైద్యం చేయవద్దని, కేవలం ప్రాథమిక చికిత్సకే ప్రాధాన్యమివ్వాలని కోరారు. మండల నూతన కమిటీని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, కార్యదర్శిగా సత్యనారాయణ, గౌరవాధ్యక్షు డిగా ప్రసాదరావు, గౌరవ సలహాదారులుగా ఎంజీ శంకర్, పి.సత్యనారాయణ, రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా ప్రేమ్ సాగర్, కోశాధికారిగా ఎస్‌కె.వలీ, ఉపాధ్యక్షులుగా మోహన్‌రావు, ఎస్‌కె.మౌలానా, మీడియా కో-ఆర్డినేట ర్‌గా మడిపల్లి వెంకటేశ్వరరావు, మరో 25 మంది కార్య వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

నూతన అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఆర్ఎంపీలు

రోడ్డు పక్కన మోటర్లే టార్గెట్!

చోరీకి గురవుతున్న విద్యుత్ మోటర్లు

లబోదిబోమంటున్న రైతులు

అశ్వారావుపేట రూరల్, మార్చి 16 : రహదారి పక్కన ఉన్న పొలాల్లో విద్యుత్ మోటర్లే లక్ష్యంగా దొంగలు చోరీకి పాల్పడుతున్నారు. అశ్వారావుపేట మండలంలోని తిరు మలకుంట, రెడ్డిగూడెం, తోగూడెం, పాకలగూడెం, బండా రుగూడెం గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ మోటర్లలో కాప ర్‌వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారు. శని వారం రాత్రి తిరుమలకుంట గ్రామానికి చెందిన గోదా వెంకటేశ్వరావు రైతుకు చెందిన విద్యుత్ స్టార్టర్ నుంచి మోటర్లు వరకు ఉన్న కాపర్‌వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఆదివారం ఉదయం విద్యుత్ మోటర్‌ను ఆన్ చేసేందుకు పొలం వెళ్లగా విద్యుత్ వైర్లు కట్‌చేసి ఉండటాన్ని గమనించాడు. గ్రామస్తులు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. ఇదేవిధంగా గోదా సత్యనారాయణ, పొట్టా రామలక్ష్మయ్య, కక్కిరాల చిన లక్ష్మణ్‌రావుతోపాటు ఇప్పటివరకు 30మంది రైతు లకు చెందిన సబ్‌మెరిబుల్ మోటర్లు విద్యుత్ వైర్లు సాయంతో పైకి తీసి మోటర్‌లోని కాపర్ వైర్లు చోరీ చేస్తు న్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా వరస చోరీలు జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. తోగూడెం గ్రామంలోని రక్షితనీటి పథకం విద్యుత్ మోటర్‌లోని కాపర్ వైరు సైతం చోరీకి గురికావడంతో రెండ్రోజులుగా తాగునీరు సరఫరా లేక గ్రామస్తులు ఇబ్బం దులు పడుతున్నారు. పోలీసులు నిఘా ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

నేడు గిరిజన దర్బార్

భద్రాచలం, మార్చి 16: భద్రాచలం ఐటీడీఏ కార్యాల యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికా రులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజే యాలని తెలిపారు.

భద్రాద్రి రామయ్య నిత్య కల్యాణం

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 16: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్ల వారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూ జలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యక ల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామయ్యను దర్శించుకున్న సిటీ సివిల్‌కోర్టు చీఫ్ జడ్జి

ఆలయ ఈవోకు ముత్యాలు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యూనల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం, గర్భగు డిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసా దాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామిని దర్శించి పూజలు చేశారు. అనంతరం సీతారామచంద్రస్వామికి నిర్వహించే శ్రీరామనవమి వేడుకకు 500 గ్రాముల ముత్యాలను ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. కార్య క్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

బూర్గంపహాడ్, మార్చి 16: మండలంలోని సారపాక బ్రిలియంట్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జీకే టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 3 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. బ్రిలి యంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ మాట్లాడుతూ ప్రతిభను వెలి కితీసి విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వ హించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

దుమ్ముగూడెం, మార్చి 16: మండలంలోని లక్ష్మీనగరం, ములక పాడు, సున్నంబట్టి గ్రామాల్లో రూ.10లక్షల చొప్పున చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే దుమ్ముగూడెం గ్రామా నికి చెందిన గుండపనేని వెంకటేశ్వరరావు మాతృమూర్తి గుండపనేని రత్తమ్మ సంస్మరణ కార్యక్రమానికి హాజరై కుటుంబసభ్యులను పరా మర్శించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి వేడుక

దమ్మపేట, మార్చి 16: దమ్మపేటలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకను పట్టణ ఆర్య వైశ్య సంఘం, వాసవీ క్లబ్ గ్రేటర్ బాధ్యులు ఆ దివారం నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. ఆర్య వైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యగంధర్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, బా ధ్యులు దారా ప్రసాద్, మండవల్లి సురేష్, ప్రదీప్, వినోద్ పాల్గొన్నారు.

బిల్లులు, వేతనాల చెల్లింపునకు వినతి

దమ్మపేట, మార్చి 16: మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది గుడ్లు బిల్లులను, మూడు నెలల బకాయి వేతనాలను తక్షణమే విడు దల చేయాలని, కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం రూ.10వేలకు వేతనం పెంచాలని కోరుతూ గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీసీ జారె విజయ్‌కు సీఐటీయూ నాయకులు ఆది వారం వినతిపత్రం ఇచ్చారు. పిట్టల అర్జున్, జ్యోతి, ఈశ్వరమ్మ, నాగ మణి, శ్రీదేవి, జయ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ఇల్లెందు, మార్చి 16: పట్టణంలోని గాంధీచౌకులో గల హిందూ వర్తక గ్రంథాలయానికి యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివేరి ఉమా శంకర్ పుస్తకాలను ఆదివారం గ్రంథాలయ అధ్యక్షుడు మురళి బుతాడాకు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథా లయ సెక్రటరీ జుగల్ కిషోర్‌ఖండేల్వాల్, పాఠకులు వింజల్, సాయి, సురేశ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

విధిగా మొక్కలు నాటాలి

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 16: ప్రతి ఒ